## ఆలయంలో స్పీకర్ పూజలు



బుగ్గరామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, జూన్ 6 : వికారాబాద్‌లోని శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం జరిగిన నవగ్రహ పాశుపత హోమంలో తెలంగాణ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొని పూజలు చేశారు. హోమగుండంలో పూర్ణాహుతి సమర్పించారు. వారితో పాటు పరిగి నియోజకవర్గం శాసనసభ్యుడు టి. రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు మురళి, గాయత్రి లక్ష్మణ్ ఉన్నారు.

## పాఠశాలలకు పాఠ్యపుస్తకాల తరలింపు

**మండలానికి చేరుకున్న 23,779 పాఠ్యపుస్తకాలు, 23,150 నోట్‌బుక్‌లు**

**మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్యగౌడ్**



పాఠశాల సిబ్బందికి పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న మండల ఎంఐఎస్ కోర్డినేటర్

పెద్దేముల్, జూన్ 6 : మండలానికి చేరుకున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లను ఆయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నట్లు మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్యగౌడ్ తెలిపారు. గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో ఆయా పాఠశాలలకు ఉచిత పాఠ్య పుస్తకాలను సిబ్బంది చేత పంపిణీ చేయించారు.ఈ సందర్భంగా మండల ఇంచార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 61 పాఠశాలలు ఉండగా, అందులో 45 ప్రాథమిక పాఠశాలలు, 5 ప్రాథమికోన్నత పాఠశాలలు, 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 1 కేజీబీవీ, 1 మోడల్ స్కూల్ ఉన్నాయన్నారు. అందులో మొత్తం 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 4,583 మంది విద్యార్థులకు గాను మండలానికి సుమారు 23,779 ఉచిత పాఠ్య పుస్తకాలు, 23,150 నోట్‌బుక్‌లు వచ్చాయన్నారు. అదే విధంగా 11 ఉన్నత పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థుల కోసం 1200 వందల అభ్యాసన దీపికలు, ప్రాథమిక పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం 3,650 వర్క్‌బుక్‌లు వచ్చాయన్నారు. వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ కృష్ణ, సీఆర్పీలు నర్సింహులు, వెంకటేశ్, రఘు, అటెండర్ రఘు, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మర్పల్లి, జూన్ 6 : ఇటీవల ఎంపీ ఎన్నికల ఫలితాల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మర్పల్లి మండల కేవీఆర్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ శేఖర్, గరుడ టీం సభ్యులు సంగమేశ్, ప్రశాంత్, శుక్లవర్ధన్ రెడ్డి ఎంపీని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

**గ్రామాల్లో బడిబాట కార్యక్రమం**

**బడుల్లో మౌలిక వసతుల కల్పన,**

**నాణ్యమైన విద్యా బోధన**

**విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు**



బషీరాబాద్ : బడిబాట కార్యక్రమ ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు




పెద్దేముల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో..

కొడంగల్, జూన్ 6: బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంఈవో రాంరెడ్డి అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఎమ్మార్సీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా పాఠశాలల్లో అన్ని విధాలా సౌకర్యాలు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ఉచితంగా ఉదయం టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ..ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం వంటి ఎన్నో సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంతో పాటు మెప్మా, ఎంఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల, చౌడాపూర్‌లో..**

కులకచర్ల : కులకచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలోని వివిధ పాఠశాలల్లో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, ఏఏపీసీ కమిటీ సభ్యులు హాజరై ప్రారంభించారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ఉన్న పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించినట్లు బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో మానవహారం నిర్వహించారు. సాల్వీడ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీఎం శోభ, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్లు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

బషీరాబాద్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లలోనే చేర్పించాలని బహదూర్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డి అన్నారు. 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించి, విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంకటమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**తాండూరు పాఠశాలల్లో**

తాండూరురూరల్ : బడీడు పిల్లలందరూ పాఠశాలల్లో చేర్పించేలా అమ్మఆదర్శ కమిటీలు పని చేయాలని తాండూరు మండల మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీహెచ్ స్కూల్స్‌లో అమ్మ ఆదర్శ కమిటీలతోపాటు ఉపాధ్యాయులందరూ సమావేశం నిర్వహించారని తెలిపారు.

**మల్కాపూర్‌లో**

మండలంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం నాగప్ప ఆధ్వర్యంలో మొదటి రోజు అమ్మ ఆదర్శకమిటీలతోపాటు వీవోలు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించి, సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయులు జ్యోతి, శిరీష, జయశ్రీ, భాగ్యశ్రీ పాల్గొన్నారు.

**పెద్దేముల :** తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పెద్దేముల్ ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం జె.శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో బడిబాటలో ఈ నెల 6 నుంచి 19వరకు నిర్వహించే కార్యక్రమాలపై చర్చించి ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఏఏపీసీ కమిటీ చైర్మన్ అక్షయ, జడ్పీహెచ్ఎస్ బాలికల హెచ్‌ఎం అక్కమాదేవి, ఫైమిదా బేగం, పాఠశాల ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, వెంకటలక్ష్మి, సంగీత, నఫీజ్ సుల్తానా, రాధా పాల్గొన్నారు.

**దోమ మండల కేంద్రంలో**

దోమ : బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో మహేశ్‌బాబు అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి హరిశ్చందర్‌తో కలిసి ఎంపీడీవో మహేశ్‌బాబు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయటి పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దోమ పాఠశాలల హెచ్‌ఎంలు రాములు, రమేశ్, స్వాతి, కమలారెడ్డి, శ్రీనివాస్, సీఆర్‌పీ సతీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ధారూరు :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలల్లో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి బడిబాట లక్ష్యాలను వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

**బడిబాటను విజయవంతం చేయాలి**

కులకచర్ల : రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేయాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణనాయక్ అన్నారు. గురువారం కులకచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కల పెంపకం సక్రమంగా నిర్వహించాలని అన్నారు. దీనితో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని అన్నారు. సమావేశంలో ఎంపీవో కరీమ్, ఏపీవో చంద్రశేఖర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలల్లో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. మదన్‌పల్లితండా, తుంకిమెట్ల, ఎన్నెమీదితండాల్లో హెచ్‌ఎంలు శ్రీనివాస్, ఉమాదేవి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి బడిబాట లక్ష్యాలను వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. పూర్యానాయక్‌తండా, బొట్లవానితండా, బాపల్లి తండా, బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు రవీందర్‌గౌడ్, రాజశేఖర్, గోపాల్, హరిలాల్ ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీలు నిర్వహించారు.



దోమలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో మహేశ్‌బాబు




ధారూరు : రుద్రారం పాఠశాలలో..



తాండూరురూరల్ : మల్కాపూర్ పాఠశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయుడు




కులకచర్ల మండలం రాంపూర్‌లో బడిబాట సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాములు



బొంరాస్‌పేట: మదన్‌పల్లితండాలో తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాస్



కొడంగల్‌లోని అంబేద్కర్ కూడలిలో మాట్లాడుతున్న ఎంఈవో రాంరెడ్డి

## పెండింగ్ పనులను పూర్తి చేయాలి



సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్, జూన్ 6: ఎన్నికల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేసే విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును ఇతరాత్ర వాటిని పూర్తి చేపట్టే విధంగా సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించినట్లు తెలిపారు. ఆదాయ, కుల తదితర ధ్రువీకరణ దరఖాస్తులతో పాటు ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

వికారాబాద్, జూన్ 6 : పట్టణంలోని రైల్వేగేట్లు వద్ద అంతర్జాతీయ లెవెల్ క్రాసింగ్ అవగాహన దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎఫ్ సీఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రైల్వే గేటు మూసి ఉన్నప్పుడు గేటు కింద నుంచి దూరిపోయే ద్విచక్ర వాహనదారులు, రైల్వే గేటు మూసివేస్తున్న క్రమంలో త్వరగా దాటాలనుకునే వారు....ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. రైల్వే గేట్ ధ్వంసం చేసి కేసుల పాలైన వారు కూడా ఉన్నారని గుర్తు చేశారు. గేటు వేసే ముందు బజర్ ప్రారంభం కాగానే ఆగి పోవాలని, రైలు వెళ్లిపోయినప్పటికీ సాంకేతికత వల్ల 30-40 సెకండ్ల వరకు గేటు తీసే అవకాశం ఉండదని తెలిపారు. రైలు వెళ్లిపోగానే గేట్ తీసే వరకు హారన్లు కొడుతూ శబ్ద కాలుష్యానికి పాటు పడుతున్నారని వివరించారు. వాహనదారులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.



రైల్వే గేటు వద్ద వాహన దారులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌పీఎఫ్ అధికారులు

## విద్యుత్ వైర్లను సరిచేయండి



కులకచర్ల, జూన్ 6 : ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని కుస్మసముద్రం చెరువుముందలితండా, నర్సింగ్ నాయక్‌తండా, గోబ్ర్యానాయక్‌తండా, సుబ్యానాయక్‌తండా వాసులు పేర్కొంటున్నారు. తండాల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని విద్యుత్ అధికారులకు విన్నపించినప్పటికీ పట్టించుకోవడం లేదని తెలిపారు. విద్యుత్ వైర్లతో ప్రతిరోజూ తమతో పాటు పశువుల ప్రాణాలకు ముప్పువాటిల్లుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లను సరిచేసి ప్రజల, పశువుల ప్రాణాలను కాపాడాలని కోరారు.

### రేషన్ బియ్యం పట్టివేత

పరిగి టౌన్, జూన్ 6 : అక్రమంగా డీసీఎం వ్యానులో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన గురువారం పరిగిలో జరిగింది. ఎస్సై సంతోశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్ నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన డీసీఎం వ్యాన్‌లో 115 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో రాఘవపూర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేయగా రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి డీసీఎం వ్యానును పరిగి పోలీస్‌స్టేషన్‌కు తరలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని డ్రైవర్ కాశీనాథ్, డీసీఎం ఓనర్ శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.



## సమయపాలన పాటించాలి

దోమ, జూన్ 6 : ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రెవెన్యూ పనులను పూర్తి చేయడంతో పాటుగా మీసేవా, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేయాలని తహసీల్దార్ పురుషోత్తం అన్నారు. దోమ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పురుషోత్తం గురువారం రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను పరిశీలించి పూర్తి చేయడంతో పాటుగా ధరణిలో తహసీల్దార్ లాగిన్‌లో పూర్తి చేసే పనులను గుర్తించి త్వరగా పరిష్కారం చేయాలన్నారు. మీసేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి సర్టిఫికెట్లు అందజేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని రెవెన్యూ సిబ్బందికి ఆయన సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుదర్శన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్ పురుషోత్తం

## వాహనం ఢీకొని మహిళ మృతి

కొడంగల్, జూన్ 6: వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన బుధవారం అర్ధరాత్రి కొడంగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ భరత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇందనూర్ గ్రామ సమీపంలోని రోడ్డు మధ్యలోని కల్వర్టు సమీపంలో బుధవారం అర్ధరాత్రి పోలీసు సిబ్బంది నిర్వహించిన పెట్రోలింగ్‌లో ఇందనూర్ గేటు సమీపంలో మహిళ గాయాలతో రోడ్డుపై పడి ఉండటాన్ని గుర్తించినట్లు తెలిపారు. పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లి చూడగా తలకు, కాళ్లకు బలమైన గాయాలైనట్లు పేర్కొన్నారు. మహిళ దాదాపు 60 సంవత్సరాలు ఉంటుందని, యాక్సిడెంట్‌కు గురైనట్లు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు. మహిళ మృతదేహాన్ని కొడంగల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. యాక్సిడెంట్ జరిగినట్లుగా వైద్యులు నిర్ధారించి శవాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. పెట్రోలింగ్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళ సమాచారం కోసం 8712670046, 871258 3263లో కుటుంబ సభ్యులు సంప్రదించాలని కోరారు.

## మొక్కలు సిద్ధంగా ఉంచాలి

బొంరాస్‌పేట, జూన్ 6 : వర్షాకాలంలో నాటడానికి నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉంచాలని ఏపీవో మల్లికార్జున్ అన్నారు. గురువారం మండలంలోని తుంకిమెట్ల గ్రామంలోని నర్సరీని సందర్శించి అందులోని మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా వాటరింగ్ చేయాలని, ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నర్సరీల్లో ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాదికి కూడా నర్సరీ కొరకు నల్లమట్టిని సిద్ధం చేస్తున్నట్లు ఏపీవో తెలిపారు.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కులకచర్ల, జూన్ 6 : మండల పరిధిలోని బండవెల్కిచర్లకు చెందిన మొగులయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అంత్యక్రియల నిమిత్తం డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి రూ.5వేల సాయం అందించారు.

**తాండూరు రూరల్ :** గుమాస్తానగర్‌కు చెందిన రాకేశ్ మృతి చెందగా, బాధిత కుటుంబానికి గౌతాపూర్ ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.


**O/o. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం & ఎక్స్ ఆఫిసియో, డి.పి.ఓ. వికారాబాద్ జిల్లా**

**టెండరు ప్రకటన**

వికారాబాద్ జిల్లాలోని (18) కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయాలు (06) తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్లు మరియు (01) అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్స్‌కు కావలసిన కిరాణా సామాగ్రి (Provisions), కూరగాయలు, గ్రుడ్లు, చికెన్, మటన్, పాలు మరియు పండ్లు షెడ్యూల్ ప్రకారంగా సరఫరా చేయుటకు గాను అర్హత గల వారి నుండి సీల్డు టెండర్‌లను ఆహ్వానించనైనది.

జిల్లా విద్యాశాఖాధికారి, వికారాబాద్ జిల్లా కార్యాలయం పనివేళలలో ఈ క్రింది విధముగా AMOUNTని "SPD TELANGANA SSA EMD" పేరిట డి.డి.ని తీసి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో టెండరు ఫారంను పొందవచ్చును.

| S. No. | Name of the Item | Tender Form Amount | Deposit Amount | Remarks |
|---|---|---|---|---|
| 1. | Provisions | రూ. 2,000/- | రూ. 50,000/- | అన్ని అమౌంట్ (ఫారం & డిపాజిట్)లు డిడి రూపంలో చెల్లించవలెను |
| 2. | Vegetables | రూ. 1,000/- | రూ. 10,000/- | |
| 3. | Fruits | రూ. 1,000/- | రూ. 10,000/- | |
| 4. | Milk | రూ. 1,000/- | రూ. 10,000/- | |
| 5. | Chicken, Mutton | రూ. 1,000/- | రూ. 10,000/- | |
| 6. | Eggs | రూ. 1,000/- | రూ. 10,000/- | |

పూర్తిచేసిన టెండర్లను పైన తెలిపిన విధంగా డిపాజిట్ అమౌంట్ (Deposit Amount)ని "SPD TELANGANA SSA EMD" పేరిట డి.డి.ని తీసి, ఫారంతో పాటు జతచేసి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో తేది: 10.06.2024 సా.4.00 గం.లోపు టెండరు బాక్సులో వేయవలెనని కోరనైనది.

**నోట్:** తేది: 08.06.2024 మరియు 09.06.2024 శని, ఆది వారాలలో కూడా ఫామ్స్ ఇవ్వబడును. తీసుకోబడును.

సం/- జిల్లా విద్యాశాఖాధికారి & ఎక్స్ ఆఫిసియో, డి.పి.ఓ. వికారాబాద్, జిల్లా